సాఫ్ట్ వేర్ ఇంజనీర్లకు వ్యవసాయ
## రంగమే మళ్ళీ దిక్కా?



2లో..

APTEL 2009/31957

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

## విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్



నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి వరకు భారీ రద్దీ నెలకొంది. దసరా సెలవులకు సొంతూళ్లకు వెళ్లిన వారు నగరబాట పట్టడంతో హైదరాబాద్‌కు వచ్చే జాతీయ రహదారులపై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం నుంచే ట్రాఫిక్ సమస్య ఏర్పడగా, సాయంత్రానికి రద్దీ పెరిగిపోయింది. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణికులు కిక్కిరిసి ప్రయాణిస్తున్నారు. నల్గొండ జిల్లా కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద ఆదివారం అర్ధరాత్రి వాహనాలు బారులు తీరాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద రద్దీ ఎక్కువగా ఉంది. దీంతో హైదరాబాద్ వైపు 9 టోల్ బూత్ లను తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. నార్కట్‌పల్లి, చిట్యాల, పెద్దకాపర్తి, చౌటుప్పల్, దండుమల్కాపురం మధ్య వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరిస్తున్నారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | సోమవారం, 6 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 39 | పేజీలు 1 2 | వెల : 5/-



## సీఎం హామీ ఇచ్చినా..
# రైతులకు పైసా రాలేదు

- తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం నిధులెందుకు ఇవ్వదు?
- కామారెడ్డి జిల్లా పర్యటనలో మాజీ మంత్రి హరీశ్‌రావు

**నీలగిరివార్త:** 'కామారెడ్డి జిల్లాలో వరదలతో వేల ఎకరాల పంట నష్టం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పర్యటించి అందరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చి నెల దాటింది. ఇప్పటివరకు ఒక్క సమీక్ష నిర్వహించలేదు.. రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. నెల రోజుల క్రితం భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలో నీట మునిగిన పంట పొలాలను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం గాంధారి మండల కేంద్రంలో నిర్వహించి న భారాస కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి హాజరై మాట్లాడారు. 'రైతుబంధు, బోనస్, యూరియా, రుణమాఫీ లేక అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వరద నష్టంపై ఇంతవరకు సమీక్ష నిర్వహించలేదు. ఒక్క వంతెననూ పునరుద్ధరించలేదు. గోదావరి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం ఏపీకి రూ.100 కోట్లు కేటాయించింది. 8 మంది భాజపా ఎంపీలను గెలిపించిన తెలంగాణకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. దేశవ్యాప్తంగా 157 వైద్య కళాశాలలు మంజూరు చేస్తే.. తెలంగాణకు ఒక్కటీ ప్రకటించలేదు. నవోదయ విద్యాలయాలు కేటాయించలేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువగా పండించే గోధుమలకు మద్దతు ధర పెంచి.. దక్షిణాదిలో అధికంగా పండించే వరికి మాత్రం పెంచలేదు. ఇదెలా సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ అవుతుంది? దేశంలో తెలంగాణ భాగం కాదా? దీనిపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడరు? రాబోయేది భారాస ప్రభుత్వమే. పోలీసులు, అధికారులు జాగ్రత్తగా ఉండాలి. ఎక్కువ చేసిన వారికి వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం' అని హరీశ్‌రావు హెచ్చరించారు. ఆయన వెంట మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ ఫ్యూచర్ సిటీ అంశం
# ఆచరణలో నెరవేరుతుందా?



- ఈ ప్రాజెక్ట్ గ్లోబల్ స్టాండర్డ్స్‌తో నిర్మాణం చేస్తామని సీఎం ప్రకటన
- భూసేకరణ వివాదాలు,లా అండ్ ఆర్డర్‌సమస్యలురిస్కుల్నిదాటగలరా?
- కేంద్రం రాష్ట్రాలమధ్య రాజకీయాలు ఆడంబరాల వల్ల అనేక అడ్డంకులు?
- కేంద్ర సహకారం, ఆంధ్రప్రదేశ్‌తో అంతర్జాలసమస్యల్తో కష్టతరం?
- ఆంధ్రతోఇంటర్‌స్టేట్ కోఆర్డినేషన్ లేక మచిలీపట్నంకనెక్టివిటీకి పూర్తిదెబ్బ?
- హైవే విస్తరణఆమోదం అనేక సవాళ్ల మధ్యరేవంత్‌ఆశలుఅడియాశలేనా?

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త:**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆశయాల్లో ప్రధానమైనది ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్. హైదరాబాద్ ఆర్థిక అభివృద్ధికి ఈ మెగా అర్బన్ డెవలప్‌మెంట్ ప్రణాళిక డ్రైవర్‌గా మారనుంది.

**ఈ ప్రాజెక్ట్ గ్లోబల్ స్టాండర్డ్స్‌తో నిర్మాణం చేస్తామని సీఎం ప్రకటన?**

2025 సెప్టెంబర్ 28న శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్ గ్లోబల్ స్టాండర్డ్స్ తో నిర్మాణం చేస్తామని సీఎం ప్రకటించారు. అయితే, కేంద్ర సహకారం, ఆంధ్రప్రదేశ్‌తో అంతర్జాల సమస్యలు దీని మార్గాన్ని కష్టతరం చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రకారం, ఫ్యూచర్ సిటీ 15 వేల ఎకరాల్లో (765 చ.కి.మీ.) విస్తరించి, ఏఐ సిటీ, హెల్త్ జోన్, ఎడ్యుకేషన్ జోన్ వంటి తొమ్మిది రంగాలను కలిగి ఉంటుంది. మొదటి దశలో 3 వేల ఎకరాల్లో నిర్మాణం ప్రారంభమై, ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఆకర్షించాలనే లక్ష్యం. పదేళ్లలో న్యూయార్క్ లాంటి మెగా సిటీగా మారాలని సీఎం లక్ష్యం. ఇది తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఎకానమీ (2034) నుంచి 3 ట్రిలియన్ డాలర్ల (2047) వరకు ఊరట చేస్తుందని తెలంగాణ రైజింగ్ 2047'విజన్‌లో పేర్కొన్నారు. వరల్డ్ బ్యాంక్, జేఐసీఏ వంటి అంతర్జాతీయ సంస్థల సహకారంతో, లక్షలాది ఉద్యోగాలు, ఇన్నోవేషన్ హబ్‌గా ఎదగాలని ప్రణాళిక. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) 2025 మార్చి 12న ఏర్పడి, సింగిల్–విండో క్లియరెన్స్‌లతో ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. ఇది ఆంధ్ర రాజధాని అమరావతి, చంద్రబాబు నాయుడు సృష్టించిన సైబరాబాద్, కేసీఆర్ కట్టించిన సచివాలయాన్ని మించి, రేవంత్ లెగసీగా నిలవాలని భావిస్తున్నారు.

**కేంద్రంష్ట్రాలమధ్య రాజకీయ ఆడంబరాల వల్ల అనేక అడ్డంకులు?**

కేంద్రం, రాష్ట్రాల మధ్య రాజకీయ ఆడంబరాలు ప్రాజెక్ట్ సాకారకాంగా మారడానికి అడ్డంకులు ఎక్కువ. కాంగ్రెస్ పాలిత తెలంగాణకు కేంద్రం(బీజేపీ) నిధులు, ఆమోదాలు పరిమితంగా ఇస్తోంది. రెండేళ్ల పాలనా కాలంలో, కేంద్ర ఆమోదం లేకుండా ప్రాజెక్ట్ ముందుకు సాగడం కష్టం. మరోవైపు, ఫ్యూచర్ సిటీ హైదరాబాద్‌లో ఉన్నప్పటికీ, దాని కనెక్టివిటీ ఆంధ్రప్రదేశ్‌పై ఆధారపడి ఉంది. ముఖ్యంగా, రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ హైవే (41 కి.మీ., రూ. 4,621 కోట్లు) 14 గ్రామాల గుండా పోతూ, తెలంగాణలో 40% మాత్రమే ఉండగా, 60% ఆంధ్రలో ఉంటుంది. భూసేకరణ తెలంగాణలో 2 జిల్లాలు, ఆంధ్రలో 4 జిల్లాలకు విస్తరిస్తుంది. మచిలీపట్నం (బందర్) పోర్టుకు ఈ హైవే కనెక్ట్ అవ్వాలంటే, ఆంధ్ర ప్రభుత్వం 40% నిధులు కేటాయించాలి, అలైన్‌మెంట్ అంగీకరించాలి ఇది బీఫ్ విషయంలో ఆంధ్ర వైఖరి (తెలంగాణపై ఆక్రోశం) కారణంగా అసాధ్యంగా మారింది. 2025 ఏప్రిల్‌లో హైదరాబాద్ అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్ర ఆమోదం వచ్చినప్పటికీ, మచిలీపట్నం వరకు విస్తరణపై ఆంధ్రతో చర్చలు ఆగిపోయాయి. 2014 ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో హైదరాబాద్ అమరావతి కనెక్టివిటీకి హామీ ఉన్నా, తెలంగాణ డ్రై పోర్ట్ అవసరాలు ఆంధ్రకు ఇబ్బందికరంగా ఉన్నాయి. నిపుణులు, ఈ రాజకీయ టెన్షన్లు

-మిగతా 2లో




తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు

# రిజర్వేషన్ల ఉత్కంఠ?

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త:** తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ ను విడుదలచేసినప్పటికీ, ప్రభుత్వం ఖరారుచే సిన రిజర్వేషన్ల ను సవాలు చేస్తూ హైకోర్టు, సుప్రీంకోర్టు ల్లో దాఖలైన పిటీషన్ల విచారణ పెండింగ్‌లో ఉంది. ఈ నెల 6న సుప్రీంకో ర్టులో, 8న హైకోర్టులో ఈ పిటిషన్లపై విచారణ జరగనుంది. ఈ నెల 9 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యం లో,న్యాయస్థానాల నిర్ణయంకోసం ఆశావ హులు, ప్రధాన రాజకీయ పార్టీలు ఆందోళనగా ఎదురుచూస్తున్నాయి.

**ప్రస్తుతం ప్రభుత్వ ప్లాన్ బీ, పాత రిజర్వేషన్ల అమలు ఆలోచన?**

ఎన్నికలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగకూడదనే ఉద్దేశంతో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ముందు జాగ్రత్తగా ప్లాన్–బీని సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ

-మిగతా 2లో



## బీఆర్ఎస్‌లోకి ఈటల,విజయశాంతి
## మరి కొంతమంది
# ఉద్యమకారులు?

### ఈటలకు డిప్యూటీ సీఎం, విజయశాంతిని ఎంపీగాపంపేందుకు డిసైడ్?

**సర్వేల్లో ఇదే స్పష్టమవుతోం ఇలాంటి నేపథ్యంలో కేసీఆర్ పార్టీ**

తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు వేడివేడిగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు విఫలమయ్యాయని గులాబీ పార్టీ జనాల్లోకి గట్టిగానే దూసుకు వెళ్తోంది. ఇలాంటి నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఒత్తిడికి లోనవుతున్నట్లు తెలుస్తోంది. దీనికి తగ్గట్టుగా గులాబీ పార్టీ నేతలు ప్రతి అంశాన్ని జనాల్లోకి తీసుకు వెళ్తున్నారు. దీంతో జనాల్లో కేసీఆర్ అంటే అభిమానం మళ్ళీ

-మిగతా 2లో

# పదవీ విరమణ జర్నలిస్టులకు పెన్షన్ అందించాలి

### డిప్యూటీ సీఎం భట్టికి వయోధిక పాత్రికేయ సంఘం విజ్ఞప్తి

**ఎన్నికలప్రణాళికలో 17వ అంశంగా ఇచ్చిన హామీని అమలు చేయాలి**

**దేశంలోని19రాష్ట్రాల్లో పెన్షన్ పథకం అమల్లోఉందనితెల్పినసంఘ నేతలు**

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :** పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని వర్తింప చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళిక లో 17వ అంశంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని వయోధిక పాత్రికేయ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ రోజు ఆదివారం తెలంగాణరాష్ట్ర సంఘం నాయకులు కేశవరావు, లక్ష్మణరావు, ఎన్. శ్రీనివాసరెడ్డి, బండారు శ్రీనివాసరావు, సి.కేశవులు, ఫాజిల్, వేణుగోపాల్ లతో కూడిన బృందం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘ నాయకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి ఈ అంశంపై విజ్ఞాపన పత్రాన్ని అందజేస్తే సానుకూలంగా స్పందించినట్లు వయోధిక పాత్రికేయ సంఘం సభ్యులు గుర్తుకు చేశారు.



దేశంలోని 19 రాష్ట్రాల్లో పెన్షన్ పథకం అమలులో ఉన్నదని వారు తెలిపారు. కర్ణాటకతో సహా పలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా ఈ పథకం అమలులో ఉందని, ఈ విషయం కమిటీ వేసి క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించి అమలు జరిగేటట్లు ప్రయత్నిస్తామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారని సంఘ నాయకులు తెలిపారు.

# ఆచరణలో నెరవేరుతుందా?

-మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్ట్‌ను 11 సంవత్సరాలు ఆలస్యం చేశాయని, ఇప్పుడు కూడా సమానంగా సహకారం లేకపోతే విఫలమవుతుందని విశ్లేషిస్తున్నారు.

**భూసేకరణ వివాదాలు,లా అండ్ ఆర్డర్‌సమస్యలరిస్కుల్నిదాటగలరా?**

ఫ్యూచర్ సిటీ 2025 తెలంగాణ జీడీపీని డబుల్ చేస్తూ, 70 జీసీసీలు మరిన్ని అంశాలతో ఇన్వెస్ట్‌మెంట్లను పెంచుతుంది. డ్రై పోర్ట్, రాడియల్ రోడ్లు (ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్య 12 మార్గాలు) లాంటి ఇన్‌ఫ్రా, స్టార్టప్‌లు, మాన్యుఫాక్చరింగ్‌ను బూస్ట్ చేస్తాయి. కానీ, రిస్కులు కూడా ఉన్నాయి. భూసేకరణ వివాదాలు,లాఅండ్ఆర్డర్‌సమస్యలు సోషల్‌ఎలిమెంట్స్ పై స్ట్రిక్ట్ యాక్షన్ ప్రణాళిక ఉన్నా, మూలాల ప్రచారం వంటివి ప్రాజెక్ట్‌నుఆపేసేఅవకాశాలు, ఆంధ్రతో ఇంటర్‌స్టేట్ కోఆర్డినేషన్ లేకపోతే, మచిలీపట్నం కనెక్టివిటీ దెబ్బతింటుంది, ఇది తెలంగాణ వ్యాపారానికి (సీపోర్ట్ లేకపోవడం) పెద్ద లాస్. రేవంత్ మొహోత్సవం, లా అండ్ ఆర్డర్‌ను బలోపేతం చేస్తూ, ఒపోజిషన్ ఫాల్స్ ప్రాపగాండా కు డేంబ్ చేస్తున్నారు, కానీ రియల్ ప్రొగ్రెస్ కేంద్ర, రాష్ట్ర సమన్వయంపై ఆధారపడి ఉంది.

**హైవే విస్తరణఆమోదం అనేక సవాళ్ల మధ్యరేవంత్‌ఆశలుఅడియాశలేనా?**

రేవంత్‌ఆశలు నెరవేరాలంటే రాజకీయాలకు అతీతంగా కేంద్రం, ఆంధ్ర సహకారం కావాలి. మచిలీపట్నంహైవే విస్తరణ ఆమోదం (118 కి.మీ. తెలంగాణ, మిగతా ఆంధ్ర ప్రదేశ్ ) లేకపోతే, ప్రాజెక్ట్ పరిమితంగా ఉంటుంది. ఇది తెలంగాణకు మణిహారంగా మారటం రేవంత్ పేరు చిరస్థాయిగా నిలవటం కష్టతరంగా కావటం వల్ల రాజకీయ ఆటంకాలకు బలవంతపు ఉదాహరణగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## సాఫ్ట్ వేర్ ఇంజనీర్లకు వ్యవసాయ రంగమే మళ్ళీ దిక్కా?

- ఉద్యోగుల్నిఆందోళనకు గురిచేస్తున్న
- ఐటీ రంగంలో జరిగే పరిణామాలు?
- పెద్ద పెద్ద ఐటీ రంగ కంపెనీలు రీస్కిల్లింగ్ పేరుతో సిబ్బంది తగ్గింపు
- నిరంతర ఒత్తిడి, డెడ్‌లైన్ల భారం, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు?

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)** :ఇటీవల కాలంలో ఐటీ రంగంలో జరుగుతున్న పరిణామాలు ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. పెద్ద పెద్ద కంపెనీలు రీస్కిల్లింగ్ పేరుతో సిబ్బందిని తగ్గిస్తున్నాయి. అక్సెంచర్ ఇటీవలే 11,000 మందిని ఉద్యోగాల నుంచి తొలగించగా, పుణేలో మాత్రమే టీసీఎస్ దాదాపు 2,500 మందిని రాజీనామా చేయించిందనే వార్తలు వచ్చాయి. ఈ పరిస్థితులు ఐటీ రంగంలోని స్థిరత్వంపై ప్రశ్నలు రేపుతున్నాయి. ఫలితంగా, ఇప్పటికే కొంతమంది ఐటీ ఉద్యోగులు సూచిస్తున్నాయి. 2029-2030 నాటికి ఐటీ రంగంలో మార్పులు, ఆరోగ్య సమస్యల కారణంగా అనేక మంది యువత వ్యవసాయాన్ని ఆశ్రయించే అవకాశం ఉంది అని అధ్యయనాలు చెబుతున్నాయి.

ప్రస్తుతం శ్రమతో కూడుకున్నప్పటికీ, వ్యవసాయం మానసికంగా సంతృప్తినిచ్చే వృత్తిగా భావించబడుతోంది. అలాగే ఆర్గానిక్ ఫార్మింగ్, అగ్రిటెక్ వంటి కొత్త అవకాశాలు కూడా వ్యవసాయాన్ని మళ్ళీ ఆకర్షణీయ రంగంగా మార్చుతున్నాయి. ఇప్పటికే కొంతమంది సాఫ్ట్‌వేర్



వ్యవసాయ రంగంలోకి మళ్లిపోతుండగా, రానున్న రోజుల్లో ఈ లెక్క ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఐటీ రంగం ఎప్పుడూ ప్రఖ్యాతి గాంచింది. అధిక వేతనాలు, సౌకర్యాలు, అంతర్జాతీయ అవకాశాలు ఈ రంగం ఆకర్షణ. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. నిరంతర ఒత్తిడి, డెడ్‌లైన్ల భారం, మానసిక ఆరోగ్య సమస్యలు చాలా మందిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

శారీరకంగా కూడా అనేక సమస్యలు తలెత్తుతుండటంతో, కొంతమంది యువతకు వ్యవసాయం మళ్ళీ సరైన మార్గంగా అనిపిస్తోంది.

కనీసం వ్యవసాయంలో మనసుకు ప్రశాంతత ఉంటుందని వారు భావిస్తున్నారు. రాబోయే కాలంలో ఈ ధోరణి మరింత పెరగవచ్చని నివేదికలు ఉద్యోగులు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి వ్యవసాయాన్ని ఎంచుకున్నారు. కొందరు పల్లెల్లో పంటలు పండిస్తుండగా, మరికొం దరు పాలు, పశుపోషణ, ఆక్వాకల్చర్ వంటి రంగాల్లో అడుగుపెడుతున్నారు.

టెక్నాలజీ పరిజ్ఞానం ఉన్న ఈ యువ రైతులు కొత్త పద్ధతులను అమలు చేస్తూ, వ్యవసాయంలో మార్పులు తెస్తున్నారు. ఇదే కారణంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు రైతులైతే కొత్త విప్లవం రావచ్చు అని నిపుణులు అంచనా వేస్తున్నారు.

మొత్తానికి ఐటీ రంగంలో అనిశ్చితులు పెరుగుతున్న వేళ, వ్యవసాయం మళ్ళీ ప్రధాన ప్రత్యామ్నాయంగా మారుతోంది. డబ్బు మాత్రమే కాదు, మానసిక ప్రశాంతి, ఆరోగ్యం కూడా ముఖ్యమని ఈ యువత గ్రహిస్తోంది.

### బీఆర్ఎస్‌లోకి ఈటల,విజయశాంతి

# మరి కొంతమంది ఉద్యమకారులు?

-మొదటి పేజీ తరువాయి

పెరుగుతోంది. గతంలో ఓడించిన ప్రజలే మళ్లీ కేసీఆర్ సారు కావాలి అంటున్నట్లు ప్రచారం జరుగుతోంది సర్వేల్లో కూడా ఇదే స్పష్టమవుతోంది. ఇలాంటి నేపథ్యంలో కేసీఆర్ పార్టీ లోకి ఉద్యమకారులు వెళ్లేందుకు సిద్ధమైనట్లు నేషనల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.బీజేపీ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి ఇద్దరు కూడా కేసీఆర్ ను కలవబోతున్నారట. వీళ్లతో పాటు మరికొంతమంది ఉద్యమకారులు కూడా కేసీఆర్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. గులాబీ పార్టీలోకి ఈటల రాజేందర్ వస్తే డిప్యూటీ ముఖ్యమంత్రి పదవి ఇస్తారని కూడా చర్చ జరుగుతుంది. అటు పార్లమెంటుకు విజయశాంతిని పంపేందుకు కేసీఆర్ డిసైడ్ అయ్యారట. ఆంధ్ర వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి సపోర్ట్ గా నిలుస్తున్నారన్న నేపథ్యంలోనే ఈ ఇద్దరు బడా లీడర్లు కేసీఆర్ వద్దకు వస్తున్నట్లు చెబుతున్నారు. దీనికి కేసీఆర్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇదే నిజమైతే తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ జెండా ఎగరడం మరోసారి ఖాయమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## 'స్థానిక' ఎన్నికల్లో భాజపా సత్తాచాటాలి

### రాష్ట్ర పదాధికారులకు సీనియర్ నేతల దిశానిర్దేశం

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా సత్తా చాటాలని, ఇందుకు పార్టీ శ్రేణులంతా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని పార్టీ సీనియర్ నేతలు రాష్ట్ర పదాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు నేతృత్వంలో రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మండలిలో సభాపక్ష నేత ఏవీఎన్‌రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు, కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో భాజపాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పదాధికారులు, మాజీ పదాధికారుల్లో ప్రతి ఒక్కరినీ జడ్పీటీసీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులుగా, ఆయా జిల్లాల బాధ్యులుగా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిపై కసరత్తు జరుగుతోందని, త్వరలో పార్టీ ప్రకటించనున్నట్టు వెల్లడించారు.



ఈనెల 8న మరో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని, ఆలోపు ఎన్నికల్లో బాధ్యతలు చేపట్టాల్సిన కమిటీలను ప్రకటించాలని నిర్ణయించారు. సమావేశం వివరాలను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావు, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ విలేకరులకు వెల్లడించారు.

## ఉపఎన్నికలో గెలుపే లక్ష్యం

### ప్రచారం చేయాలన్నారు.

**బిహార్ ఎన్నికల పరిశీలకుల్లో పొంగులేటి**



ఈనాడు, హైదరాబాద్ : బిహార్ అసెంబ్లీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ పరిశీలకుల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చోటు దక్కింది. 'అఖిల భారత కాంగ్రెస్ కమిటీ'(ఏఐసీసీ) జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. మొత్తం 41 మంది జిల్లా పరిశీలకులను నియమించగా తెలంగాణ నుంచి పొంగులేటికి మాత్రమే చోటు కల్పించారు. సీనియర్ ఎన్నికల పరిశీలకులుగా అశోక్ గహ్లోత్, భూపేశ్‌బఘేల్, అధిర్‌రంజన్ చౌధరీలను నియమించినట్లు వేణుగోపాల్ వివరించారు.

### రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డులో

# వరుసగా ఢీకొన్న ఏడు కార్లు

**నీలగిరివార్త:** రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డులో రోడ్డు ప్రమాదం జరిగింది. డు కార్లు ఒకదానినొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కార్లు దెబ్బతిన్నాయి.అందులోని ప్రయాణీకులకు గాయాలయ్యాయి. కార్లలోని ప్రయాణీకులతో పాటు ఇతర వాహనదారులు గాయపడ్డారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ప్రమాదం ఆదివారం రాజేంద్రనగర్ నుంచి అప్పా జంక్షన్ వైపు వస్తుండగా జరిగింది. ఓ కారు డ్రైవర్ మితిమీరిన వేగంతో వెళ్లి ఒక్కసారి బ్రేక్ వేశాడు. దీంతో దాని వెనుక వస్తున్న ఏడుకార్లు వరుసగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదం లో కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడిన వారిని అత్యవసర చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు



# రిజర్వేషన్ల ఉత్కంఠ?

-మొదటి పేజీ తరువాయి

న్యాయస్థానాలు బీసీ రిజర్వేషన్లను 43 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను కొట్టివేస్తే, వెంటనే పాత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం (బీసీలకు 23% రిజర్వేషన్లతో) ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

**మార్పులు:**బీసీలకు రిజర్వ్ అయిన స్థానాలు తగ్గి,అవిషజెనరల్ షస్థానాలుగా మారుతాయి.

**స్థిరత్వం:** ఎస్సీ,ఎస్టీ,జనరల్, మహిళా రిజర్వేషన్లలోహా ఎలాంటి మార్పులు ఉండవనిషఅధికారులు చెబుతున్నారు.

పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులకు సూచన బీసీ రిజర్వ్ స్థానం నుంచి పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు, రిజర్వేషన్లు మారినా ఆ స్థానం ఎలాగూ జనరల్ అవుతుంది కాబట్టి, పోటీ చేసే అవకాశం ఉంటుందని గమనించాలి.



## మోగింది ప్రపంచ రికార్డు

మహారాష్ట్రలోని పుణెలో ఒకేసారి 1,111 మంది శంఖానాదంతో ప్రపంచ రికార్డు నెలకొల్పారు. కేశవ్ శంఖానాద్ పాఠక్ ఈ కార్యక్రమాన్ని 'బ్రహ్మనాద్' పేరుతో ఆదివారం నిర్వహించారు. ఇందులో ఏడు ఆధ్యాత్మిక శంఖానాదాలను పాడారు. ఇందులో బ్రహ్మనాద్, శప్తఖండ్, అర్ధవలయ, తుతారీ, పూర్ణవలయ, సుదర్శన్, యుక్తచందనాదాలను వినిపించారు. వీటితోపాటు మూడు పవిత్ర మంత్రాలను జపించారు. ఎస్పీ కళాశాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి 1,400 మంది శంఖానాదకులు పాల్గొన్నారు.



పవర్ స్టార్ పవన్ కల్యాణ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ చిత్రం(%ూ+ వీశీజఱవ%) రికార్డు క్రియేట్ చేసింది. 2025లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది సంక్రాంతి వచ్చి రికార్డులు తిరగరాసిన విక్టరీ వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాను ఓజీ మించిపోయిందని తెలిపారు. సంక్రాంతికి వస్తున్నాం చిత్రానికి ప్రపంచ వ్యాప్తంగా రూ.303 కోట్లు వస్తే.. పవన్ కల్యాణ్ ఓజీకి అంతకుమించి వచ్చాయని పేర్కొన్నారు. అయితే.. అధికారిక కలెక్షన్ పోస్టర్ విడుదల చేయకపోవడం గమనార్హం.

సుజీత్ దజీత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై దానయ(DVV Danayya), కల్యాణ్ దాసరి నిర్మించారు. ప్రియాంక మోహన్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాశ్ రాజ్, ఇమ్రాన్ హష్మి కీలక పాత్రల్లో మెరిశారు. ప్రీమియర్స్ తోనే హిట్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం.. దానికి తగ్గట్టుగానే బాక్సాఫీస్ దగ్గర భారీ ఓపెనింగ్స్ రాబట్టింది. తొలి రోజే రూ.154 కోట్ల కలెక్షన్స్ రాబట్టినట్లు మేకర్స్ ప్రకటించారు. 3 రోజుల్లో 200 కోట్ల క్లబ్‌లో చేరగా.. 4 రోజుల్లో రూ.252 కోట్ల గ్రాస్ వచ్చినట్లుగా పోస్టర్లు వదిలారు. ఆ తర్వాత అధికారికంగా కలెక్షన్లపై ఎలాంటి పోస్టర్స్ విడుదల చేయలేదు. చివరగా ఇవాళ 2025లో అత్యధిక కలెక్షన్లు సాధించిన తెలుగు చిత్రంగా నిలిచిందని అధికారికంగా ప్రకటించారు. దీంతో పవన్ ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన దుండిగల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ తన పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ ని ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గాజులరామారం భవాని నగర్ లో 41 లక్షలతో మంజూరైన నూతన సిసి రోడ్డు పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ గాజులరామారం భవాని నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆదివారం ఉదయం భవాని నగర్ లో పర్యటించి నూతన సిసి రోడ్డు పనులు పరిశీలించడం జరిగింది..

అనంతరం బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ.. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన బస్తీ నుండి పట్టణాల వరకు రాష్ట్రం నలుమూలల అభివృద్ధి కనబడలానేదే మన ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు.. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఈరోజు మంత్రి దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో నియోజకవర్గం గణనియంగా అభివృద్ధి చెందుతుందన్నారు..ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గోపాలకృష్ణ, జనరల్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ వైపాండు , నర్సింగ్ రావు , మని కుమార్, చౌదరి మరియు శివరాం , మహేందర్, మధుకర్, సుబ్రహ్మణ్యం , పాండు , సత్యనారాయణ , రామ్ రెడ్డి జగదీష్ , కలీలు , బస్తివాసు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## తత్వమసి సేవా సమాజం మహా పడి పూజా మహోత్సవ కార్యక్రమం పోస్టర్ విడుదల చేసిన చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో ల18 పడులతో అయ్యప్ప స్వామి మహా పడి పూజా మహోత్సవం డిసెంబర్ 6 సాయంత్రం 6:00 గంటలకు జరగనున్నదని ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ విడుదల కార్యక్రమంనికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శిచెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.సుచిత్రలో, టీ.ఎన్.ఆర్. నార్త్ సిటీ సినీ పోలీస్ థియేటర్ పక్కన జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, భక్తి భావం మరింతగా విస్తరించాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఒక్కరూ భాగస్వాములై మహోత్సవాన్ని విజయవంతం చేయాలని చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష్ణ స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కృపాకర్ రాజు స్వామి,బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సిద్దిరాములు,జ్ఞానేశ్వర్ ముదిరాజ్,నార్లకాంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,పెద్దింటి సాయిలు, డి. శ్రీనివాస్,అరవింద్, సతీష్, ఎశ్వంత్,పాపయ్య దొర,సందీప్ గౌడ్, వెంకు తదితరులు పాల్గొన్నారు.




## అహ్మద్‌గూడలో అలై బలై కార్యక్రమం ఘన విజయం

**మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి :**

అహ్మద్‌గూడ డబల్ బెడ్‌రూమ్‌లో సమాజ సేవ మరియు ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన అలై బలై కార్యక్రమం కిర్తి సంతోష్ మరియు 4 బ్లాక్ జూపల్లి శేఖర్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. మొదటి దశలో అన్ని బ్లాక్ అధ్యక్షుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం సభ్యుల ఉత్సాహపూరిత పాల్గొనడంతో ఘనంగా పూర్తయింది.కార్యక్రమంలో పాల్గొన్నవారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసి, భవిష్యత్ కార్యక్రమాల కోసం విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా సంతోష్ మరియు శేఖర్ మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలను అవసరమైన సమయాల్లో నిర్వహిస్తూ, సమాజంలో అందరి సంక్షేమం కోసం కృషి చేస్తామని, అందరి సహకారంతో ముందుకు సాగుతామని" తెలిపారు.ఈ కార్యక్రమం స్థానిక సమాజంలో ఐక్యత మరియు అవగాహనను పెంచినట్లు పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని దశల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ, సమాజ సేవలో ముందుకు సాగేందుకు సహకారం అందిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.



## స్నేహం, ప్రేమ, ఐక్యత పరిమళం వెదజల్లే పండుగే ఓనం

### - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

ఈరోజు 125 – గాజులరామారం డివిజన్ పారడైజ్ ఫంక్షన్ హాల్ నందు మలయాలీస్ వెల్ఫేర్ సొసైటీ, జీడిమెట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ ఓనమ్ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఎక్కడ నివసిస్తే అక్కడే పుట్టిన ప్రాంతాన్ని మరువకుండా ఇక్కడ ఓనం పండుగ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్నేహం, ప్రేమ, ఐక్యత పరిమళం వెదజల్లే పండుగే ఓనం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మలయాలీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కె. కె.పొన్నప్పన్, వైస్ ప్రెసిడెంట్ లాలూ కుట్టన్, జనరల్ సెక్రెటరీ పి. కె.రమేష్, జాయింట్ సెక్రెటరీ సునీల్ సూరారం, ట్రెజరర్ ఈఎం.బైజు, అడ్వైజర్ విశ్వనాథన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సునీల్ షాపూర్ నగర్, సునీల్ సూరారం, బిజు, సీఎన్. రాజు, శిజు, ప్రదీప్, డానియల్, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంజయ్, అడ్వకేట్ కమలాకర్, ప్రభాకర్, చిన్నా చౌదరి, తారా సింగ్, మహేష్, నవీన్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## శుభకార్యాల్లో తండ్రి తనయుడి సందడి

**తాండూరు, అక్టోబర్ 5 :**

తాండూరు పట్టణంలో జరిగిన పలు శుభకార్యాల్లో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, తండ్రి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి , బాబాయి శ్రీశైల్ రెడ్డి తండ్రి తనయులు ముగ్గురు కలిసి పాల్గొనగ వేడుకల్లో సందడి నెలకొంది. తాండూరు పట్టణంలో వినాయక కన్వెన్షన్ లో మారేపల్లి వెంకట రెడ్డి మనుమడి డోలరోహణ కార్యక్రమంతో పాటు, సాయిపూర్ లో రెడ్డిఘనాపూర్ రామకృష్ణ గౌడ్ గృహ ప్రవేశం, కింగ్స్ ప్యాలెస్ లో సూరజ్ సింగ్ ఠాకూర్ మనుమడి డోలరోహణ కార్యక్రమంతో పాటు భవాని ఫంక్షన్ హాల్ లో ఉదండపూర్ వీరారెడ్డి కుటుంబ శుభకార్యంలో వారు పాల్గొన్నారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, రాంలింగా రెడ్డి,తదితరులు నాయకులు ఉన్నారు.



# కన్న బిడ్డ కోసం తల్లి త్యాగం

### పోలీసుల నిర్లక్ష్యం గిరిజన మహిళకు శాపం!

### ప్రాణాలు పణంగా పెట్టీ బిడ్డను కోల్పోయిన తల్లి

**పాడేరు/ చీడికాడ**

**నీలగిరి వార్త ప్రతినిధి**

అంది వచ్చిన కొడుకు కనిపించకుండా పోయాడని పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులు స్పందించకపోవడంతో కొడుకు కోసం వెతుకుతూ గర్భంలో ఉన్న బిడ్డను కోల్పోయిన ఆదివాసి గిరిజన మహిళ వేదన వర్ణానతీతం.అల్లూరి జిల్లా, అరకువేలి, పేదలభూడ పంచాయతీ కి చెందిన శరభగూడా న్యూ కాలనీ కి చెందిన విజయశాంతి భర్త చనిపోవడంతో పిల్లలతో నివసిస్తుంది. కొడుకు బారికి. కిరణ్( 19,)గత నెల 7నుండి కనిపించడం లేదని తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సోషల్ మీడియాలో వచ్చిన వార్తను స్పందించి బాధితురాలికి పరామర్శించిన జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల.దివ్యలతతో బాధితురాలు మాట్లాడుతూ అరకు వెలి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినప్పటికీ పోలీస్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల బిడ్డ ఆచూకీ తెలియలేదని 7న ఇంటి నుండి వారణాసికి బయలు దేరాడని 11న లోహిత రైల్వే స్టేషన్ లో ఉన్నాడనీ సమాచారం అందిందని అక్కడనుండి నా బిడ్డ కనిపించడం లేదని వారణాసి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యడం జరిగిందన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులు స్పందించలేదని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సంఘటనపై జనసేన పార్టీ పాడేరు అధికార ప్రతినిధిబొంకుల. దివ్యలత మాట్లాడుతూ బిడ్డ ఆచూకీ కోసం తల్లి గత నెలలో అరకువెలి పోలీస్ స్టేషన్ పిర్యాదు చేసినప్పటికి అరకు వెలి పోలీస్ లు ఎందుకని ఎఫ్ఐఆర్ నమోదు చెయ్యలేదనీ ఆమె ప్రశ్నించారు.ఆ రోజు ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఉంటే వారణాశిలో లో ఆ బిడ్డ ఆచూకీ లభ్యమై ఉండేదనీ వివరించారు. వారణాసి పోలీస్ స్టేషన్ లో కమిషనర్ ను కలిసినప్పటికీ కమిషనర్ స్పందించి బిడ్డ ఆచూకీ కోసం సీసీ కెమెరా లు చూసి బిడ్డను అప్పగించాలని ఆదేశాలు జారి చేసినప్పటికి వారణాసి పోలీస్ స్టేషన్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పోలీస్ సిబ్బంది ఎఫ్ఐఆర్ కాఫీ ఇవ్వాలని కోరారన్నారు. ఇక్కడ ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకపోవడంతో అక్కడ ఎఫ్ఐఆర్ కాపీ చూపించలేకపోయామని అరకు వెలీ పోలీసులు ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదన్నారు.ఫిర్యాదు ఇచ్చిన వెంటనే జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని



నిబంధనలు ఉన్నప్పటికీ పోలీసులు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారని,ఆ రోజు పోలీస్ వ్యవస్త స్పందించే ఉంటే ఈ రోజు ఆతల్లి కడుపులో ఉన్న బిడ్డను కోల్పేయేది కాదని ఆమె విచారణ వ్యక్తపరిచారు.పోలీస్ సిబ్బ ంది నిర్లక్ష్యం వల్ల నిండు గర్భిణి మహిళ బిడ్డ ఆచూకీ కోసం తిరుగుతూ కడుపులో ఉన్న బిడ్డను కోల్పోయిందని,ఎదిగి వచ్చిన కొడుకు ఆచూకి కోసం తిరుగుతూ తన ప్రాణాలను పణంగాపెట్టిందనిఆవేధన వ్యక్తం చేశారు.తక్షణమే పోలీస్ వ్యవస్త చర్యలు తీసుకోవాలని ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి వారణాసి పోలీస్ స్టేషన్ సిబ్బందికి పిర్యాదు చెయ్యాలని జనసేన పార్టీ ద్వారా కోరుచున్నామన్నారు.చర్యలు తీసుకోనీ మరుక్షణం జనసేన పార్టీ అధిష్టానం, జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా న్యాయ పోరాటం చేస్తామని తెలియ జేస్తు న్నామన్నారు. హోమ్ మినిస్టర్ వంగల పూడి అనిత కి తెలియజేసిబాధితులకి న్యా యం జరిగేలా బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## తగ్గిన అమెరికాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య

**ఢిల్లీ అక్టోబరు 05 నీలగిరి వార్త ప్రతినిది**

ఉన్నత చదువుల కోసం అమెరికా యూనివర్సిటీలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. ఈ ఏడాది జులై, ఆగస్టుల్లో అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థుల సంఖ్య అంతకుముందు ఇదే కాలంతో పోలిస్తే దాదాపు సగం మేర తగ్గింది.ఈ ఏడాది జులై, ఆగస్టు నెలల్లో అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 50 శాతం మేర తగ్గిపోయింది. అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్ లెక్కల ప్రకారం, ఈ ఆగస్టులో అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థుల సంఖ్య 41,450. గతేడాది ఆగస్టులో మాత్రం ఏకంగా 74,825 మంది భారతీయ విద్యార్థులు అమెరికా వెళ్లారు. గత ఏడాది జులైలో 24,298 మంది వెళ్లగా ఈ ఏడాది వారి సంఖ్య 13,027కు తగ్గిపోయింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జి పామేనా భీమ్ భరత్

**చేవెళ్ల నియోజక వర్గం:నీలగిరి వార్త ప్రతినిది**

శంకర్ పల్లీ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదివారం పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకు లందరూ కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చా రు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారికి ఫలితం ఉంటుందన్నారు . ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ,మండల నాయకులు ,మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీ లు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.....



# విలేకరులకు 10 సెంట్లు స్థలం

## విలేకరుల సంక్షేమానికి కృషి

## విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల - సత్యనారాయణ

బుచ్చయ్య పేట/ నీలగిరి వార్త ప్రతినిధి

విలేకరుల ఇలా నిర్మాణానికి 10 సెంట్లు ఇళ్ల స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ తెలిపారు . అనకాపల్లి జిల్లా చోడవరం మాడుగుల విలేకరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కోమల్లపూడి కళ్యాణ మండపంలో యూనియన్ అధ్యక్ష కార్య దర్శుల ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాత్రికేయులకు యాజమాన్యాల నుండి కొంత పారిపోషకం వచ్చేదని, ప్రస్తుతం యాజమాన్యాలు విలేక రులను వాలంటరీలుగా ఉపయోగించు కుం టుందన్న విషయం బాధాకరం అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే విలేక రులకు ఆయా యాజమాన్యాలు పారితో షకాలు ఇవ్వకపోయినాప్పటికీ సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండ కట్టేందుకు కృషి చేస్తున్న పాత్రికేయుల సేవలు అభినందనీయమన్నారు. పాత్రికే యులకు అనునిత్యం తన సహాయ సహకా రాలు అందించడమే కాకుండా ఇళ్ల నిర్మా ణానికి స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎస్ ఎన్ రాజు అసేన్ మెంట్ కమిటీ



చైర్మన్ కావడంతో అతనితో మాట్లాడి ప్రతి ఒక్కరికి 10 సెంట్లు స్థలం ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. యూనియన్ ఏర్పాటు చేసిన దసరా కానుకలను విలేకరులకు డైరె క్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు నమ్మి శ్రీను, కార్యదర్శి సరగడం రాజు డైరీ డైరెక్టర్ ను సన్మానించగా, డైరెక్టర్ పాత్రికేయులు అంద రినీ కండువా వేసి సత్కరించారు. అన ంతరం యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కానుకలను సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపేట చీడికాడ చోడవరం మండలాల విలేకరులు పాల్గొన్నారు.

## "బి.ఆర్.ఎస్.పార్టీ క్రియాశీలక నాయకులు షేక్ బాలసైదా కుటుంబానికి" 5,500/రూపాయలను ఆర్థికసహాయం అందజేసిననాయకులు"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 05

మునగాల: మండల పరిధిలోనినరసింహులగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ క్రియాశీలక నాయకులు షేక్ బాలసైదా మృతి పార్టీకి తీరని లోటు,కుటుంబ పెద్దదిక్కు కోల్పోయినవారికిగ్రామశాఖ నాయకులు,మరియుమాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,సహకారంతో..అందరు కలిసి ఆర్థిక సాయం35,500/రూపాయలను అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో గ్రామ శాఖఅధ్యక్షులు నాగుల్ మీరా. మాజీ సర్పంచ్ ప్రమీల మంగయ్య, లక్ష్మీనారాయణ, సుధాకర్ రెడ్డి, హనుమయ్య, చింతమల్లకోటేష్, శ్రీనివాస్,రాంబాబు,వెంకటేశ్వర్లు, నవీన్,లింగస్వామి,నగేష్,గోపిరెడ్డి, సందీప్, హరీష్, సతీష్, శ్రీకాంత్, శ్రీనివాస్,తదితరులుపాల్గొని సంతాపం తెలియజేశారు.



## రిజర్వేషన్ వ్యతిరేకులని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి

### -బీసీ నేత జాజుల లింగంగౌడ్

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 5



రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటే కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టుల ద్వారా అడ్డుకోవాలని చూడడం సిగ్గుచేటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆన్నారు.ఇన్ని సంవత్సరాలు బీసీలు వారి జనాభా కంటే అన్ని రంగాల్లో (విద్యా,ఉద్యోగ,రాజకీయ) తక్కువ శాతం అనుభవిస్తున్నారని బీసీలు ఉన్నది 60 శాతం అయితే వారు కల్పిస్తామన్నది 42 శాతం రిజర్వేషన్లేనని దానికి కొంతమంది కుట్రలు కుతంత్రాలు పన్ని రెడ్డి జాగృతికి చెందిన మాధవరెడ్డి హైకోర్టులో మరియు వంగా గోపాల్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని ఇన్ని సంవత్సరాలుగా బీసీలకు రావాల్సిన వాటాను మీరు అనుభవించడం లేదా అని లింగంగౌడ్ ప్రశ్నించారు.రిజర్వేషన్ వ్యతిరేకులను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.

## ఘనంగా మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్ రావు 61వ జన్మదిన వేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: అక్టోబర్ 05

మునగాల:మండలపరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్ రావు 61వ జన్మదిన వేడుకలను ఆత్మీయ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు, ముందుగా కేక్ కట్ చేసి,జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండలబీసీసంఘం అధ్యక్షులు కోలా ఆంజనేయులు, సింగర్ కోట అంజి, మాతంగి వెంకన్న, కోట వెంకన్న, తదితరులు పాల్గొని ఘనంగా మాజీ జడ్పిటిసి కోల ఉపేందర్ రావు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.



## ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో వెలువడిన గ్రూప్2 ఫలితాల్లో ఏ.ఎస్.ఓ.గా సెలెక్ట్ అయిన బచ్చలకూరి సురేష్

### ఘనంగా సన్మానించిన నేలమర్రి గ్రామ యువకులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 05

మునగాల:మండలపరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన బచ్చలకూరి సురేష్ తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వెలువడిన గ్రూప్2 ఫలితాల్లో ఏ.ఎస్.ఓ.గా ఉద్యోగం సాధించాడు, నేలమర్రి గ్రామానికి మొట్టమొదటిసారిగా గ్రూప్2 ఆఫీసర్ గా సెలెక్ట్ అవ్వడం జరిగింది, ఆదివారం గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడంజరిగింది. ఈసందర్భంగా యువకులు మాట్లాడుతూ భవిష్యత్తులో నేలమర్రి గ్రామం నుంచి అనేకమంది ఉన్నత విద్యనుఅభ్యసించి మంచి ఉద్యోగాలుసాధించాలని, ఈసందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో బచ్చలకూరి రాంబాబు,బచ్చలకూరి వెంకటేశ్వర్లు, బచ్చలకూరి రామ్ చరణ్, రాంపంగు రమేష్, బచ్చలకూరి సురేందర్, బచ్చలకూరి సికిందర్, బచ్చలకూరి సురేష్, మచ్చలకూరి నాగరాజు, మణిదీప్, నవదీప్, సైదులు, గోపి, చరణ్,చంటి, తదితరులు పాల్గొన్నారు.



## దాక్షాయిని ఫుడ్ ప్రొడక్ట్స్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ నూతన కార్యవర్గానికి సన్మానం

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 5

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి మండలంలోని దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణాటక రమేష్ హాజరయ్యారు. నూతనంగా ఎంపికైన వారిని పూలమాలులతో శాలువులతో సన్మానించి అభినందించారు . ఈ కార్యక్రమంలో నూతన అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శులు భోగవల్లి వెంకటరమణ, చౌదరి, ఉపాధ్యక్షులు గోళ్ల రామ శేఖర్, కోశాధికారి గందె రాము, కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, వీరితోపాటు మరికొందరు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ యాజమాన్యం జె వి రమణ, చలమారెడ్డి, తిరుపతిరావు ,గోపి, సురేందర్, రవి ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఆదుకుంటున్న ముఖ్యమంత్రి సహాయ నిధి - ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు పట్టణానికి చెందిన 5 లబ్ధిదారులకు రు 2,71,679 విలువగల మంజూరైన చెక్కులను ఆదివారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రా షుగర్స్ జేఎండి పెండ్యాల అచ్చిబాబు , తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, సీనియర్ తెలుగుదేశం నాయకులు విక్రమాదిత్య, సూర్యదేవర రంజిత్ కుమార్, సొసైటీ అధ్యక్షులు చావా శ్రీనివాస్,నాయుడు వీర్రాజు కొవ్వూరు పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ, కెవికె రంగారావు కూటమి నాయకులు పాల్గొన్నారు



## లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### మొట్టమొదటిసారిగా ప్రైవేటు ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమం చేపట్టాం

### ఉపాధ్యాయ దినోత్సవాలకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే సన్మానాలు

### ప్రైవేటు ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం డాక్టర్ శ్రీనివాస్ గౌడ్

దేవరకొండ నీలగిరి వార్త

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోనిజాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగస్తుల భవనంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. సామాజికవేత్త ,బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని సమాజానికి ఉత్తమ పౌరులను అందించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. అందుకే మండలంలోని ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయుల దినోత్సవం రోజున కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులను మాత్రమే సన్మానించడం సమాజంలో జరుగుతుందని, తమ సంస్థ ద్వారా ప్రైవేటు ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమాన్ని చేపట్టి ప్రైవేటు ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచామని తెలిపారు.



## వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా దసరా అలయ్ బలయ్ కార్యక్రమం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104ఏ డిస్ట్రిక్ట్ సూర్యాపేట వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో సూర్యాపేటలోని స్థానిక వాసవి ఆలయం నందు దసారా అలయ్ బలయ్ కార్యక్రమం సభ్యుల ఆనంద ఉత్సవాల మధ్య కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గతంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ లుగా పని చేసిన వారికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈసంధర్భంగా ఐఇసి సభ్యులు తోట శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించిన వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్ గుప్తా కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరొక ఐఇసి సభ్యులు రాచర్ల కమలాకర్ మాట్లాడుతూ రాబోయే సంవత్సరం ఎలక్షన్ ఆఫీసర్ గా తనను ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ నియమించారని తెలియజేశారు. వాసవి క్లబ్ లో సభ్యత్వం 180/- రూపాయలు మాత్రమే కాబట్టి ప్రతి ఒక్కరు కూడా తమ కుటుంబ సభ్యుల్ని వాసవి క్లబ్ లో మెంబర్స్ గా చేర్పించాలని 100 సభ్యత్వాలు చేర్పిస్తే తన తరపున ప్రోత్సహకం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఇసి మెంబర్లు రాచర్ల కమలాకర్, తోట శ్యాం ప్రసాద్, ఐపీసీలు సింగరికొండ రవీందర్ , కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మయ్య, బిక్కుమల్ల కృష్ణ, పబ్బతి వేణుమాధవ్, పబ్బతి ప్రవీణ్, ఈగ వెంకటేశ్వర్లు,గుండా శ్రీధర్, మిట్టపల్లి రమేష్, వంగవేటి రమేష్, చల్ల లక్ష్మి ప్రసాద్, తోట రమేష్, బిక్కుమళ్ల నాగేశ్వరరావు, తల్లాడ సోమయ్య, అంజన్ ప్రసాద్, బెలిదె శ్రీనివాసు, దేవరశెట్టి సత్యనారాయణ, చల్లా చొక్కా రావు, ముప్పారపు భాను ప్రసాద్, శ్రీరంగం రాము, గుండా ఉపేందర్, బూర్లె రామ్మూర్తి, ఇమ్మడి శ్రీనివాస్, కొండ్లె కృష్ణయ్య, నీలా వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో రెండవ రోజు వాకర్స్ తో అవగాహన

దేవరకొండ నీలగిరి వార్త

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వాకర్స్ కు అవగాహన కార్యక్రమాన్ని రెండవ రోజు ఆదివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో యోగ ధ్యానం వాకర్స్ కు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ రెండవ రోజు ధ్యానం యోగ తోపాటు వాకర్స్ ను కలిసి అవగాహన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీల కుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు ,జెడ్ సి వనం శ్రీనివాసులు లయన్స్ డిసి గాజుల రాజేష్ ,పాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్, నారాయణ సింగ్, శ్రీనివాసులు, చిలుకూరి కాశీనాథ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాకర్స్ జగదీశ్వర్, పూర్ణయ్య, మల్లయ్య, అంజయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య,గిరి, పాండు, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు, నాయకులకు అండగా మాజీ ఎమ్మెల్యే అన్నా...

### నాయకుడంటే ఇలా ఉండాలి అంటున్న పార్టీ శ్రేణులు

### పట్టణ సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ షేక్ మొహమ్మద్ రఫీ

**మార్కాపురం, అక్టోబరు 5, నీలగిరివార్త: ప్రతినిధి**



మార్కాపురం నియోజకవర్గంలో కొత్త రాజకీయ తరం కోసం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వైఎస్సార్సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అన్నా వెంకట రాంబాబు నాంది పలుకుతున్నారని మార్కాపురం పట్టణ వైఎస్సార్సీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ షేక్ మొహమ్మద్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. నాయకుడు అధికారంలో లేక పోయినా, నియోజకవర్గం మొత్తం మీద విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించడం, ప్రతి సామాజిక వర్గాన్ని సమానంగా ఆదరించడం అన్నా వెంకట రాంబాబు ప్రత్యేకతగా పేర్కొన్నారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మెలగడం ఆయన మానవతా దృక్పథానికి నిదర్శనమని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతి చిన్న కార్యకర్తకు ఏదైనా ఆపద వస్తే, ఆయన ముందుండి సహాయపడతారనే విశ్వాసం కార్యకర్తల్లో ఉంది. శుభ, అశుభ సందర్భాలలో పాల్గొంటూ ప్రజలతో అనుబంధాన్నిపెంపొందించుకుంటూ, అందరి అభిమానాన్ని పొందారని రఫీ అన్నారు. ప్రజల్లో ఎవరైనా నిజమైన నాయకుడు అంటే ఇలా ఉండాలనుకోవడం, నిత్యం నాయకులు, కార్యకర్తలతో అనుసంధానంలో ఉండడం అభినందనీయమని మార్కాపురం పట్టణ వైఎస్సార్సీపీ సోషల్ మీడియా షేక్ మొహమ్మద్ రఫీ పేర్కొన్నారు.

# కలెక్టర్ గారు కంపు బారి నుండి కాపాడండి





### అంబేద్కర్ విగ్రహం వద్ద. చేతులు జోడించి వేడుకుంటున్న దళితులు

### ఇళ్ల వద్ద ఉన్న చెత్తను తొలగించండి

**రావికమతం/ చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

కలెక్టర్ గారు స్పందించండి కంపు భరాయించలేకపోతున్నాం, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. అధికారులు పట్టించుకోలేకపోతున్నారు. మా దళిత కాలనీ వద్ద చెత్త తొలగించండి- రోగాలు వచ్చేస్తున్నాయి మమ్మల్ని కాపాడండి, రాత్రిసమయాల్లో దుర్వాసన,భోజనం చేయ లేకపోతున్నాం. గ్రామం మొత్తం చెత్త మా ఇల్ల వద్ద వేయడం ఎంతవరకు న్యాయం అంటూ దళితులు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. అనకాపల్లి జిల్లా రావికమతం మండలం రావిక మతం పంచాయతీ కేంద్రమైనలో 5000 జనాభా కలిగి ఉన్నారు. పంచాయతీ మొత్తం చెత్తంతా మా అంబేద్కర్ కాలనీ వద్దకు తీసుకొని వచ్చి. స్టాకు వేస్తున్నారు. దీనివల్ల భరించలేని దురావ్యసన వస్తుంది. భోజనాలు చేయాలంటే. దుర్వాసనతో భరించలేక ఇబ్బందులు గురవుతున్నాము. ఈ విషయంపై సెప్టెంబర్ 30 న చెత్త వేసిన ప్రదేశం వద్ద ఆందోళన నిర్వహించి. డిపిఓ, జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రోక్లైన్ తీసుకువచ్చి చెత్తంతా ఒక దగ్గర పోగు పెట్టారు. ఈ చెత్త మా కాలనీ వద్ద పడేశారు. దీనితో దళిత కాలనీలో ఉన్న 250 మంది జనాభా దుర్వాసన భరించలేక. రాత్రి అయితే కంటిమీద నిద్ర ఉండలేదు. గ్రామం మొత్తం చెత్తతీసుకొచ్చి. మా కాలనీ వద్ద పడేయడం చాలా అన్యాయం. ఇప్పటికైనా అనకాపల్లి జిల్లా కలెక్టర్ . మా గ్రామంలో ఒక రోజైన రాత్రి బస చేసి చూడండి విషయం తెలుస్తుంది. పంచాయతీ అధికారులు తక్కువ కులం అని చెప్పి ఊరు మొత్తం చెత్తంతా తీసుకొచ్చి మా కాలనీ వద్ద వేస్తున్నారు. చెత్త కుప్పల వలన దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాము, ఎన్ని మాటలు ఆందోళనలు చేసిన దళితులంటే చిన్నచూపు వల్లే మా సమస్యను పరిష్కరించడం లేదంటూ చెత్త వేసిన ప్రదేశాలను నుండి ర్యాలీగా వచ్చి. చేతులు జోడించి అంబేద్కరా మీరైనా కరుణించండి మా చెత్తను తొలగించండి అంటూ ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చెత్త సంపద కేంద్రం అని చెప్పి. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లు ప్రచారం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో జిల్లా కలెక్టర్ సదస్సులో ప్రత్యేక డ్రైవ్ చేశారు. కానీ అనకాపల్లి జిల్లా లో రావికమతం మండలం కేంద్రంలో ఈ విధంగా చెత్త వల్ల ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం చాలా అన్యాయం తక్షణమే పరిష్కారం చేయకపోతే భారీ ఎత్తున ఆందోళన నిర్వహిస్తాం అంటూ దళితులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే గోవిందరావు. కెవిపిఎస్ మండల కార్యదర్శి సిహెచ్ సూరిబాబు. పంచాయతీ 12 వవార్డు సభ్యుడు సిహెచ్ రాజు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



హంగు ఆర్భాటాలతో ఇళ్ల వద్ద జరుపుకునే జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలో నిర్వహించి సమాజ సేవకుడు తన అవునత్వాన్ని చాటు కున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సమాజ సేవకుడు తన కుమార్తె కరక అక్షర పుట్టినరోజు సందర్భంగా చీడికాడ మండలం అప్పలరాజు పురం లలితా దేవి వృద్ధాశ్రమంలో 40 మంది వృద్ధులకు భోజనాలు పెట్టి వృద్ధులకు పండ్లు పంచి పుట్టినరోజు వేడుకలు ఆశ్రమంలోని వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం జరిగింది. అయినవారికి దూరమైన ఆ వృద్ధులు చాలా సంతోషంగా మాతో గడపడం జరిగింది. వేలకు వేల ఖర్చు పెట్టి పార్టీలు చేసుకోవడం కంటే ఇలా ఆశ్రమంలో జరుపుకోవడం నాకు ఎంతో సంతోషం అనిపిస్తుంది. చిన్నప్పటినుంచి పిల్లల్లో మానవాత విలువలు పెంపొందించి వారిని ఒక మంచి పౌరులుగా తయారు చేయాలంటే అలాగే వృద్ధులు పట్ల పెద్దలపట్ల సమాజం పట్ల ఒక మంచి విలువలతో కూడిన భావి భారత పౌరులను తయారు చేయాలంటే చిన్నప్పటినుండి పిల్లలను ఇలాంటి వృద్ధాశ్రమాలకి అనాధాశ్రమాలకి తీసుకెళ్లి సేవా కార్యక్రమాలు చేయించడం వలన పిల్లలు తప్పకుండా మంచి విలువలతో పెరుగుతారని ఉపాధ్యాయుడు అభిప్రాయం వ్యక్తపరిచారు.

# ఈనెల 8న కనకదుర్గ ఆలయ విగ్రహ ప్రతిష్ట -

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని రాయపురాజుపేట గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్టను ఈ నెల 8న చేపట్టనున్నట్లు గ్రామ సర్పంచ్ బొడ్డేడ రాము నాయుడు ఆదివారం మీడియాకు ఓ ప్రకటనలో తెలియజేశారు. అనంతరం అదే రోజు భక్తులకు గ్రామ ప్రజలకు భారీ అన్న సమారాధన నిర్వహిస్తామన్నారు.



# అనారోగ్యంతో గిరిజన మహిళ మృతి,

### కుటుంబాన్ని పరామర్శించి న దారెలా సర్పంచ్

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పెదపేట గ్రామానికి చెందిన కిముడు పద్మ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం నాడు తుది శ్వాస విడిచింది విషయం తెలుసుకున్న దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి హుటాహుటిన పాడేరు జిల్లా ఆసుపత్రిలో చేరుకొని కిముడు పద్మ పార్థివా దేహాన్ని నివాళి అర్పించిన అనంతరం పద్మ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో కిముడు పద్మకు వైద్యం అందాకా మరణించిందని సరైన సమయంలో వైద్యం అందకపోవడం వల్ల పద్మ ప్రాణం పోయిందని అనారోగ్యంతో ఉన్న రోగులపై వైద్యులు నిర్లక్ష్యం వహించడం వల్ల అమాయకులైన గిరిజనులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆసుపత్రిలో రోగులకు సమయానికి వైద్యం అందేలా తగు చర్యలు తీసుకోవాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చవితియా గోపాలం, లక్ష్మణ్, మాణిక్యం పాల్గొన్నారు



# గ్రామీణ యువతకు సువర్ణావకాశం...

### - ఏసీ ఫ్రిజ్ రిపేర్లు ఉచిత శిక్షణ

**మార్కాపురం, అక్టోబరు 5, నీలగిరివార్త: ప్రతినిధి**



జిల్లా కేంద్రం ఒంగోలు నందు గల రూడ్ సెట్ సంస్థ ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువకుల కోసం ఏసీ మరియు ఫ్రిజ్ రిపేర్లలో ఉచిత శిక్షణ ఇవ్వటం జరుగుతుందని రూడ్ సెట్ సంస్థ డైరెక్టర్ డి. శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణకాలం అక్టోబర్ 22 నుండి నవంబర్ 20 వరకు (30 రోజులు) ఒంగోలులోని రూడ్ సంస్థ ప్రధాన కార్యాలయం నందు నిర్వహించ బడుతుందని తెలిపారు. అదేవిదంగా దరఖాస్తు చేసుకోవలసిన నిరుద్యోగ యువకుల వయస్సు 18 నుండి 45 ఏళ్ల లోపు ఉండాలని, వారికీ ఉచిత భోజన వసతి నివాస సదుపాయం కల్పించబడుతుందని అన్నారు. సీట్లు పరిమితమంగా ఉన్నాయని ఇప్పుడే పేర్లు నమోదు చేసుకోండి అని పేర్కొన్నారు. ఇంకా పూర్తి వివరాలకు ఈ నంబర్ నందు **9573363141సంప్రదించవలసనదిగా కోరారు.**

# ఘనంగా తాడిపూడి గ్రామఅమ్మవారి ఊరేగింపు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపును పురస్కరించుకుని గ్రామ అమ్మవారిని ఊరేగింపు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు తాడిపూడి సొసైటీ చైర్మన్ నామా వెంకట సుబ్బారావు(కొండబాబు) కొబ్బరికాయ కొట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు గరగనత్యాలు తీన్మార్ వాయిద్యాలు బాణాసంచ కాల్పుల నడుమ ఘనంగా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. తాడిపూడి మెయిన్ రోడ్డు మీదగా భారీ ఊరేగింపు నిర్వహించారు. తాడిపూడి గ్రామస్తుల సహకారంతో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి గుడి వద్ద నుండి మెయిన్ రోడ్డు మీదుగా ప్రక్కిలంక గ్రామం వరకు ఊరేగింపు జరిగింది. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారు బందో బస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రకృతి సాగు పై విదేశీ బృందం అధ్యయనం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న పంటలను బ్రెజిల్ బృందం పరిశీలించారు. కొవ్వూరు మండలం కాపవరం,ధర్మవరంలో ఆదివారం బ్రెజిల్ వ్యవసాయ ప్రతినిధులు బృందం ఆదివారం పర్యటించారు దీనిలో భాగంగా కాపవరం లోని రైతు నీరుకొండ సత్యనారాయణ సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పంట పొలాలను పరిశీలించారు ఆయన పండిస్తున్న అరటి డ్రాగన్ కంద బొప్పాయి వరి పంటలను బ్రెజిల్ బంధానికి చెందిన 15 మంది బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆవు మూత్రం పంచకం వివిధ రకాల ఆకుల కషాయాలు తయారీ విధానం విత్తన శుద్ధి పంటల దిగుబడి పంటల అంశాలపై వాటి ఉపయోగాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 9సార్లు సూత్రాల చక్ర నమూనాను వరి పంట సాగును పరిశీలించారు. పంటలలో అంతర పంటలకు సాగు గురించి తెలుసుకున్నారు అనంతరం ధర్మవరం గోపాలకృష్ణ చేపట్టిన ఎనీటైం పంటలను పరిశీలించారు. వ్యవసాయ అధికారి ఏడిఏ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రెజిల్ నుంచి రెండు బృందాలుగా పకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించాలని వారు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల గురించి కషాయాలు పిచికారి పంటల దిగుబడి గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ ఎడిషనల్ జిల్లా అధికారి వల్లి కొవ్వూరు మండల వ్యవసాయ అధికారి ఎస్ గంగాధర్ రైతు నీరుకొండ సత్యనారాయణ,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.





# నాసిరకం పనులతో కాజ్ వే వద్ద ప్రయాణికులకు తప్పని తిప్పలు

### బోల్తా పడుతున్న వాహనాలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



చోడవరం నియోజకవర్గంలో విజయ రామరాజుపేట వద్ద తాచేరు నదిపై తాత్కాలికంగా నిర్మించిన కాజ్ వే లో నాసిరకం పనులతో ప్రయాణికులు తరచూ నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ దారిన వెళ్తున్న వాహనాలు కాజ్ వే పై బోల్తా కొడుతున్నాయి. ఆదివారం ఉదయం టాటా ఏస్ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాహనానికి తప్ప, ఎటువంటి నష్టం జరగలేదు. కానీ ఇదే తరహాలో ప్రయాణికులతో వెళుతున్న బస్సు బోల్తా పడితే నష్టం, కష్టం ఊహించలేనిది. పాలకులు, అధికారులు ప్రభుత్వ నిధులు రూ. 17 లక్షలతో హడావిడిగా పనులు కానిచ్చేసి చేతులు దులిపేసుకున్నారు. కానీ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో కాజ్ వే పై జరిపిన నాసిరకం పనులతో మరలా ప్రయాణికులకు ఇబ్బందులు తప్పనిసరి అయింది. ప్రభుత్వ నిధులూ కొట్టుకుపోతున్నాయి కాజ్ వే కొట్టుకుపోతున్నాయి. ప్రజలు, ప్రయాణికుల ఆశలు అడియాసలవుతున్నాయి. దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించి నాసిరకం పనులు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని, ఈ మార్గానికి ప్రయాణికులకు న్యాయం చేయవలసిందిగా ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ఫ్యాప్టో (ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) డిమాండ్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఉద్యోగ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు తక్షణమే పరిష్కరించాలంటూ ఫ్యాప్టో (ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) ఆధ్వర్యంలో చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి కొత్తూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నేతలు మాట్లాడుతూ 12వ వేతన సవరణ ఆలస్యమైనందున 30% మధ్యంతర భృతి, 11వ వేతన సవరణ బకాయిలు, డి.ఏ బకాయిలు తక్షణమే చెల్లించాల్సిందిగాను, తదితర సమస్యలపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై ఈ నెల 7న 'చలో విజయవాడ' విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు తమరాన త్రినాధరావు, అనకాపల్లి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. మహాలక్ష్మి నాయుడు, చోడవరం మండల శాఖ అధ్యక్షులు ఆర్.చిరంజీవి, ప్రధాన కార్యదర్శి కె. మల్లేశ్వరరావు, గౌరవాధ్యక్షులు గొల్లు శ్రీనివాసరావు, చీడికాడ మండల శాఖ అధ్యక్షులు జిపిఏ నాయుడు, బుచ్చయ్యపేట మండల శాఖ అధ్యక్షులు బి. శేషు కుమార్, యుటిఎఫ్ సంఘ బాధ్యులు పొలిమేర చంద్రరావు, జె పి ఎస్ కృష్ణ, ఎస్సీ ఎస్టీ సంఘ బాధ్యులు నందికొల్ల దేవుడు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నుండి పి. సూర్యప్రకాష్, కామాక వెంకట్రావు పాల్గొన్నారు.

# నాగేశ్వరరావు కుటుంబానికి బాణపురం గౌడ్ బిడ్డల చేయూత

ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 5.





ముదిగొండ మండలంలోని బాణపురం గ్రామ గౌడ్ బిడ్డలు మానవతా దృక్పథంతో మరోసారి మంచి మనసు చూపించారు. కొన్ని నెలల క్రితం ఆకస్మికంగా మృతిచెందిన నాగేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడానికి గ్రామ గౌడ్ యువత, పెద్దలు కలిసి నిధులు సేకరించారు.మొత్తం ?87,000 వసూలు కాగా, అందులో ?20,000 రూపాయలు ఆదివారం కుటుంబ సభ్యులకు నగదుగా అందజేశారు. మిగతా ?67,000ను ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా పెట్టి త్వరలో బాండ్ల రూపంలో అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి బాణపురం గౌడ్ బిడ్డకు నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఈ సంఘటన అందరి హృదయాలను హత్తుకుంది.

# మొక్కజొన్న రైతులను నిండా ముంచుతున్న దళారులు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు

## ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న లను మధ్య దళారులు వ్యాపారులు మద్దతు ధర కన్న క్వింటాకు 500 రూపాయల తక్కువ ధర కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఎంసిపిఐ యు, ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మొక్కజొన్నలను అమ్మకానికి తీసుకువచ్చిన రైతుల ఇబ్బందులను ధరల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరిత్యాలను ఎదుర్కొని మొక్కజొన్నలను పండిస్తే ప్రభుత్వాలు సరైన మార్కెరు సౌకర్యం కల్పించకుండా దళారులకు వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నదని ఈ క్రమంలో కనీస మద్దతు ధర క్వింటా 2400 రూపాయలకు అమ్మాల్సిన మొక్కజొన్నలు 1600 నుంచి 2100 దాటడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలోనే మొదట దిగుబడి వచ్చే వరంగల్ జిల్లాలో ఇంతవరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశు ద్ధిని తెలియజేస్తుందన్నారు. అధిక వర్షాలతో దిగుబడి తగ్గి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగానికి పండిన మొక్కజొన్నలకైనా కనీస మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత పాలకులపై లేదా అని ప్రశ్నించారు. అలాగే మార్కెట్లో మొక్కజొన్నలు ఆరబోసుకొని వారాలు గడుస్తున్న కుంటి సాకులతో ధర తగ్గించడానికి కొనుగోలు జరగకపోవడం అన్యాయం అన్నారు. కనీసం మొక్కజొన్నలు డ్రై ని తగ్గించడానికి ఉపయోగించే డ్రైనర్స్ తెప్పించకపోవడం ఎంతవరకు సమంజసం అన్నాడు. ఇప్పటికైనా తక్షణమే రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే కనీస మద్దతు ధర అమలు అయ్యే విధంగా మార్క్ఫెడ్ నాఫెడ్ లను రంగంలోకి దించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మద్దతు ధర కంటే తక్కువ కొనుగోలు చేసే వ్యాపారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతుల మొక్కజొన్నలకు రైతులకు తగిన విధమైన రక్షణ కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. లేకపోతే రైతుల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం కలకోట్ల యాదగిరి రాజేందర్ వీరన్న సురేష్ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# వెంకటాపురం గ్రామంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలపై సమావేశం

ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 5.

ముదిగొండ : త్వరలో జరగనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సిపిఎం, టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ కోరారు. ఆదివారం రాత్రి వెంకటాపురం గ్రామంలో జరిగిన సిపిఎం సాధారణ మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి షేక్ లాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఈ ఎన్నికల్లో ఇంటింటా వివరిస్తూ ప్రచారం చేయాలని కోరారు. గత 23 నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇవ్వాల్సిన బాకీ కార్డులు ఇప్పటికీ ఇవ్వలేదని విమర్శించారు. ప్రజల్లో ఈ అంశాలను చర్చగా మారుస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు బంకమల్లయ్య, మాజీ సర్పంచ్ కోటి అనంతరాములు, పి. వెంకటేష్, వెంకటాపురం గ్రామ యువత, మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గాదె రాము కుమార్తె గాదె ఆరాధ్య మొదటి సం. జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి - అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుద్దె పెద్దన్న, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, బిజిలి సంపత్, మన్నే బాబు రావు, వివేక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అఖిల్, గాదె లక్ష్మణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# తోట సుధాకర్ మాతృమూర్తికి జర్నలిస్టుల నివాళి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి తోట సుధాకర్ మాతృమూర్తి ఆదివారం అనారోగ్యం కారణంగా మృతి చెందగా పలువురు సీనియర్ జర్నలిస్టులు వారి కుటుంబాన్ని పరామర్శించి సుధాకర్ మాతృమూర్తి అయిన తోట వెంకటమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు. వారి స్వగ్రామం అయిన హనుమకొండ జిల్లా నడికుడ మండలం చౌట్ పర్తి గ్రామానికి పలువురు జర్నలిస్ట్ యూనియన్ ల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు చేరుకుని తోట వెంకటమ్మ భౌతిక కాయంపై పుష్ప గుచ్చాలుంచి నివాళులు అర్పించారు. తోట సుధాకర్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మాతృమూర్తి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నివాళులు అర్పించి సంతాపం తెలిపిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, హౌసింగ్, వెల్ఫేర్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, టీయూడబ్ల్యూజే (143) రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడుక రాజ్ నారాయణ గౌడ్, టీయూడబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ సభ్యులు నల్లాల బుచ్చి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పొడిశెట్టి విష్ణు వర్ధన్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు యాంసాని శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోదాటి గోపి, నాయకులు అబ్బు వెంకట్ రెడ్డి, దండు మోహన్,ముదిగిరి ఓదెలు,చెరుకు సుధాకర్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఐలయ్య, ఎండి ఉస్మాన్ పాషా,కిరణ్ రెడ్డి, తాండూరి గోపి,మనోహర్, ఏ. రవీందర్, గంగాధర్, విజేందర్,పి.కిషోర్ కుమార్, రాజు తదితరులు ఉన్నారు.



# పాము కాటుతో మహిళా కూలీ మృతి

ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 5.

ముదిగొండ మండల పరిధిలోని పమ్మి గ్రామానికి చెందిన జాలాది రాధ (50) దురదృష్టవశాత్తు పాము కాటుతో మృతి చెందింది. ఆదివారం ఉదయం రాధ పత్తి చేనులో కూలీలతో కలిసి పత్తి వేరుతున్న సమయంలో అకస్మాత్తుగా పాము కాటు వేసింది. వెంటనే ఆమె గట్టిగా కేకలు వేయగా తోటి కూలీలు పరుగెత్తి వచ్చారు.హుటాహుటిన రాధను నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఈ వార్త తెలిసి పమ్మి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. రాధకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.గ్రామస్థులు ఆమె మరణంపై విచారం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించాలని కోరుతున్నారు.



# కాశీబుగ్గ నగర్ వరంగల్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన

## శతబ్ది 100 సంవత్సరాల పథ సంచలన్ కార్యక్రమంలో

## పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో, ఆర్.ఎస్.ఎస్ పథ సంచలన్ కార్యక్రమం వరంగల్ లోని ఓ సిటీ శ్రీ హనుమాన్ దేవాలయం నుండి వివేకానంద కాలేజ్ కాశీబుగ్గ వరకు సుమారుగా 3%ఖవీ% మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా కాశీబుగ్గ సంఘ చలక్ చామర్తి ప్రభాకర్ మహానగర్ కార్యకరని మామిడాల ఇస్తారీ వారితో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు.



# వరంగల్ నగరంలో ఘనంగా స్వయం సేవకుల పథ సంచలనం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త..

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఆర్ఎస్ఎస్ నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా వరంగల్ నగరంలో పదసంచలన్ స్వయం సేవకులు నిర్వహించారు. ఏవివి కళాశాల మైదానం మొదలుకొని బట్టల బజార్, రామన్నపేట, దుర్గేశ్వరాలయం వీధి, జేపీఎన్ రోడ్, ఎల్లమ్మ బజార్, మట్టెవాడ ప్రాంతాల మీదుగా సంఘ కాషాయధ్వజాన్ని, భరతమాత చిత్రపటం, సంఘస్థాపకులైన అద్య సర్ సంఘచాలక్ డాక్టర్ హెడ్గేవార్, ద్వితీయ సర్ సంఘచాలక్ గురూజీల చిత్రపటాలను పూలమాలలతో అలంకరించిన వాహనంతో ఘన వేషదారులైన సంఘ స్వయం సేవకుల కవాతు శోభాయాత్ర నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహానగర సంగచాలక్ డాక్టర్ బందెల మోహన్, సహకార్యవాహ వెలిసోజు వీరలింగం, నగర సంగచాలక్ వెలగా రామ్మోహన్, నగర కార్యవాహ శ్రీరామ్ శివాజీ 350 మంది స్వయం సేవకులు గణేష్ దారులై సంఘ యూనిఫామ్ ధరించి పాల్గొన్నారు. సంఘ అభిమానులు, మహిళలు వేదిక ఏర్పాటు చేసి పుష్పాలు జల్లుతూ, బాణసంచా కాల్చుతూ స్వయం సేవకుల కవాతుకు ఆహ్వానం పలికారు.






# సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సభ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు తూర్పుగోదావరి జిల్లాలో పనిచేస్తున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సభ ఆదివారం నిర్వహించారు.ఆదివారం రాజమండ్రి ఆనం కాలకేంద్రం నందు ఏపీ విడబ్ల్యూఎస్ఈ జేఏసీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సభకు కొవ్వూరు నియోజకవర్గం లో పనిచేయుచున్న మూడు మండలాల సచివాలయ ఉద్యోగులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల నిరసనకు ప్రధాన కారణమైన డోర్ టు డోర్ సర్వే ల నుండి ప్రభుత్వం విముక్తి కలిగించాలని ఉద్యోగులంతా ముక్తకంఠంతో నినదించారు. రాష్ట జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆత్మ గౌరవంతో పాటు తమ న్యాయమైన డిమాండ్లు నోషనల్ ఇంక్రిమెంట్ లు, 9 నెలల బకాయిలు, ప్రమోషన్ ఛానెల్ ఏర్పాటు, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ఏర్పాటు మరియు ఇతర ఆర్థికేతర డిమాండ్లను సత్వరం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని, లేనిపక్షంలో లక్ష మంది సచివాలయ ఉద్యోగులతో బెజవాడ మార్చ్ నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వర్ధన్నపేట నియోజకవర్గంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన సంతకాలు

## పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గంగారావు రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గం టేకులగూడెం గ్రామం లో ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఓట్ చోరీ కి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఓట్ చోరీ కి పాల్పడి కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చింది.బిజెపి ఎలా ఓట్ చోరీ చేసిందో ప్రజలకు మనం వివరించాలి ప్రతి గ్రామం నుంచి వందల పైగా సంతకాల సేకరించాలి.రానున్న ఎలక్షన్ లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చెయ్యాలని తెలియజేశారు.



# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన

## వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారితల్లి కాంతమ్మ గారు మృతిచెందగా ఆదివారం హన్మకొండలోని వారి నివాసానికి చేరుకుని వారి పార్థివ దేహానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని ఎంపీ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంతమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.



# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి మరణించగా హన్మకొండలోని వారి నివాసానికి వెళ్లి ఆమె పార్థివా దేహానికి నివాళులు అర్పించి ఎమ్మెల్యే మాధవ రెడ్డి ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# ఎమ్మెల్యే ను పరామర్శించిన మేయర్

## కీ.శే.కాంతమ్మ పార్థివ దేహానికి నివాళులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ మరణించగా ఆదివారం హన్మకొండ లోని ఏం ఎల్ ఏ స్వగృహం లోఆమె పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి పూల మాల సమర్పించి నివాళులు అర్పించిన నగర మేయర్ గుండు సుధారాణి ఈ సందర్భం గా ఏం ఎల్ ఏ కు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మేయర్ ఆత్మస్థైర్యాన్ని మనో నిబ్బరాన్ని ఆ భగవంతుడు అందజేయాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.



# బీసీ రిజర్వేషన్లు ఐక్యతతోనే సాధించుకోగల్గుతాం.

## - ఎంపీ రవిచంద్ర.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బీసీ కులాల వారందరం మరింత ఐకమత్యంతో పోరుసల్పితేనే న్యాయమైన హక్కులు, రాజ్యాధికారంలో సముచితమైన వాటా దక్కించుకోల్గుతామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చిన తర్వాతే రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమవుతుందని తెలిసి కూడా కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు.బీసీ ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకుల సమావేశం హైదరాబాద్ అశోకా హెూటల్ లో ఆదివారం జరిగింది.ఈ సమావేశంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీ.హనుమంతరావు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్,నేరెళ్ల ఆంజనేయులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాజీ ఎమ్మెల్యేలు పుట్టా మధుకర్,బొల్లం మల్లయ్య యాదవ్,బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్,బీసీ నాయకులు జనార్ధన్,గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అంశంలో రేపోమాపో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడం పొరపాటు అన్నారు. ఎన్నికలలో ఏ విధంగానైనా గెల్వాలనే కుయుక్తులతో కాంగ్రెస్ అలవికాని హామీలెన్నో ఇచ్చి ప్రజలను నమ్మించి తీరా అధికారం చేపట్టాక మోసగిస్తున్నదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ నాయకులు పులి మీద స్వారీ చేస్తున్నారని,ఇక కిందకు దిగడమనేది చాలా కష్టంతో కూడుకున్నదన్నారు.మేం మునుపటి మాదిరి బీసీలం కాదని,దేశ కాల పరిస్థితులు అర్థం చేసుకుంటున్న తెలివైన వారమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ అసెంబ్లీ తొలి సమావేశాలలోనే తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు బీసీలు,మహిళలకు 33శాతం చొప్పున చట్టసభల్లో రిజర్వేషన్స్ ప్రవేశపెట్టాల్సిన అవసరాన్ని కేంద్రానికి గుర్తు చేస్తూ తీర్మానించి పంపడం జరిగిందన్నారు.స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాలలో 42%, చట్టసభల్లో మహిళలతో పాటుగా 33% చొప్పున రిజర్వేషన్స్ సాధించుకోవాలంటే




అశోకా హెూటల్ లో, ఇందిరాపార్క్ వద్ద ధర్నాలతో సాధ్యపడదని,మన కార్యక్షేత్రాన్ని ఢిల్లీకి మార్చి పోరుబాట పట్టాల్సిందేనని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.రిజర్వేషన్స్ పెంపుదల, రాజ్యాధికారంలో సరైన వాటా కోసం ఢిల్లీలో పలుమార్లు జరిగిన సభలు,సమావేశాల ఏర్పాట్లను తాను దగ్గరుండి చూసుకున్నానని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కాంగ్రెస్ నాయకులు ఇక్కడ ఎన్ని మాటలు చెప్పినా, కుప్పిగంతులు వేసినా ఏ మాత్రం ప్రయోజనం లేదని, పార్టీ అధినేత రాహూల్ గాంధీపై వత్తిడి పెంచి పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టించడమే సరైన మార్గమని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి 100 మందికి పైగా, ఇండియా కూటమికి 300 మందికి పైగా ఎంపీలు ఉన్నారని,ప్రధాని నరేంద్రమోడీని రాహూల్ గాంధీ కలిసి బిల్లు పార్లమెంటులో పెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు. దేశవ్యాప్తంగా బీసీలలో చైతన్యం పెరిగిందని బీజేపీ కూడా గుర్తించిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా చట్టసభల్లో కూడా రిజర్వేషన్స్ సాధించుకునేందుకు గాను మనమంతా మరింత సంఘటితమై కేంద్రంపై ఒత్తిడి పెంచుదామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ సందర్భంగా నాయకులందరూ చేయిచేయి కలిపి అభివాదం చేశారు వర్థిల్లాలి వర్థిల్లాలి బీసీల ఐక్యత వర్థిల్లాలి పోరాడుదాం పోరాడుదాం మన న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుదా%శీ% జై బీసీ జైజై బీసీ అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

మన ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే...

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి...

స్థానిక సంస్థల ఎన్నికలలో 100శాతం గెలుపు మనదే...

**స్టేషన్ ఘనపూర్ అక్టోబరు 05నీలిగిరి వార్త.**



ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు .అదివారం రఘునాథపల్లి మండలం నిడిగొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛాయూత వాతావరణం ఎక్కువగా ఉంటుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికి బలంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు 250మంది ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబోతున్నారని మనందరం కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అన్నింటిని పరిగణలోకి తీసుకొని అభ్యర్థుల ఎంపిక ఉంటుందని గెలిచే అభ్యర్థులకే అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామంలో సర్పంచ్, ఎంపిటిసిలను గెలిపించిన వారే నాయకులని అన్నారు. రాబోయే రోజుల్లో వారికే వారికే పదవులు లభిస్తాయని స్పష్టం చేశారు. అభ్యర్థులను ఎంపిక చేసేది మీరే గెలిపించేది కూడా మీరేనని వెల్లడించారు. 100శాతం ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలు గెలుస్తామని, 95శాతం సర్పంచ్ స్థానాలను మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మనందరి ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమేనని స్పష్టం చేశారు. బీజేపీ పార్టీకి తెలంగాణ పైన, బిసిలపైన ప్రేమ లేదని అన్నారు. బిసి రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే ఉలుకు పలుకు లేదని తెలిపారు. బిజెపికి కులాల మధ్య చిచ్చు పెట్టడం, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మాత్రమే తెలుసని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ ల అవినీతి బాగోతాలు బయటపెట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. వందల ఎకరాల భూములు, వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, హరీష్ రావు కాళేశ్వరంలో ఇరుక్కుంటే, కేటీఆర్ కార్ రెస్ లో, కవిత లిక్కర్ కేసులో ఇరుక్కున్నారని ఏద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం మొత్తం కేసుల పాలైందని అన్నారు.

ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... నియోజకవర్గంలో మనందరి లక్ష్యం కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఒక్కటే నని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలు గత 10ఏళ్లుగా కడుపు కట్టుకొని పని చేశారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మిమ్ములను గెలిపించే బాధ్యత మాదేనని తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో 1000కోట్ల అభివృద్ధి జరగలేదని అది ఒక్క కడియం శ్రీహరి కే మాత్రమే సాధ్యం అయిందని స్పష్టం చేశారు.




గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసి ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు శివరాజ్ యాదవ్, లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్, జీడికల్ ఆలయ కమిటీ చైర్మన్లు శ్రీధర్ రావు, మూర్తి, పీఏసీఎస్ చైర్మన్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సంఘ్ పథ సంచలన కార్యక్రమంలో పాల్గొన్న

## బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సంఘ్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా సందర్భంలో పథ సంచలన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయ కులు వరంగల్ అర్బన్ ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అనే ఈ మహాన సంస్థ మన దేశం యొక్క నాడి లాంటిది. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం ఈ మూడు విలువలను ప్రతీ ఒక్కరి గుండెల్లో నాటిన సంస్థ ఇది.సంఘ్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుం టున్న ఈ సందర్భంలో, ఈ పథ సంచలన కార్యక్రమం మనకు గర్వకారణం. ఈ శతాబ్ద యాత్రలో ఆర్ఎస్ఎస్ దేశాన్ని మేల్కొల్పిన విధానం అనన్యం. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు, పేదల నుండి విద్యావంతుల వరకు, ప్రతి ఒక్కరిలో మనసులో జాతి గౌరవాన్ని నింపిన శక్తి ఇది.మన కాశిబుగ్గ నగరంలో జరుగుతున్న ఈ పథ సంచలన్ కేవలం ప్రదర్శన కాదు. ఇది దేశభక్తి పరమార్థానికి ప్రతీక. ప్రతి స్వయంసేవకుడు మన భారత మాత కోసం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నాడని ఈ దృశ్యం చెబుతోంది.సంఘ్ మనకు చెబుతుంది ం 'దేశం ముందు, మనం తరువాత మనమందరం కలిసి, ఒక బలమైన, సాంస్కృతికంగా సుసంపన్నమైన, ఆత్మగౌరవభరితమైన భారత్ నిర్మాణం వైపు అడుగులు వేయాలి.మన తరం యువతకు నా పిలుపు, సంఘ్ లో చేరండి, సేవ చేయండి, దేశం కోసం నిలబడండి హిందుత్వం అంటే ద్వేషం కాదు అది సంస్కృతి, అది ఆత్మగౌరవం, అది మన జాతి ఐక్యత.



# ఎన్నికల హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చకు సిద్ధం హరీష్ రావు

**హైదరాబాద్ అక్టోబరు 05నీలిగిరి వార్త.**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఓడితే.. రేవంత్ రెడ్డి కుర్చీ నుంచి దిగిపోడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ గెలిస్తే.. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రికార్డ్ మెజారిటీతో గెలవనున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చకు సిద్ధమని హరీష్ రావు సవాల్ విసిరారు. అసెంబ్లీ నిర్వహించమంటే సీఎం రేవంత్ రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ నిర్వహిస్తే.. రేవంత్ రెడ్డిని గల్లా పట్టుకుని నిలదీస్తామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు హరీష్. మందిని ముంచి రేవంత్ రెడ్డి వేల కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఓటుకు వేల రూపాయలు ఇవ్వబోతుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంత ఇచ్చినా తీసుకుని.. ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని హరీష్ రావు పేర్కొన్నారు.



# గ్రామ అధ్యక్షుడు నాగరాజు కుమార్తె నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి

మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

ఎల్లారెడ్డి మండలంలోని అడవిలింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలీస్ నాగరాజు గారి కుమార్తె నిశ్చితార్థ వేడుక ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలా గౌడ్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించిన ఈ నిశ్చితార్థ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై, కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అడవిలింగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటిసి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి విపత్తు పై రాజకీయం చేయడం సిగ్గుచేటు

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రకృతి వైపరిత్యం పై బీఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేయడం సిగ్గు చేటని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. జిల్లాలో హరీష్ రావు పర్యటన పై ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజలు కాకావికాలం చెందుతే వారిని పరామర్శిం చడానికి మీకు నెల రోజుల తర్వాత తీరిందా, లేదా స్థానిక ఎన్నికల లబ్ధి కోసమా..? అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో వర్షాలు, వడగళ్ల వాన వల్ల ఎన్నోసార్లు పంట నష్టం జరిగినా ఏ ఒక్కసారి కూడా రైతులను ఆదుకోలే దన్నారు. ఇక్కడి ప్రజలపై ప్రేమతో హరీష్ రావు రాలేదని.. స్థానిక ఎన్నికల్లో పరువు కాపాడుకోవడానికి పర్యటన చేశారన్నారు. ఆయన కుటుంబ సమస్యల నుంచి తేరుకొని బాధితులను పరామర్శించడానికి నెల రోజులు పట్టిందన్నారు. ప్రజల నివాసాలు నీళ్లతో కొట్టుకు పోయి హహకారాలు చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎటుపోయారని ప్రశ్నించారు. వర్షాల్లో ప్రమాదమని తెలిసి కూడా సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ లో ముంపు ప్రాంతాలు చూడడానికి వచ్చారన్నారు. వాతావరణం అనుకూలించక ప్రజలను పరామర్శించలేక పోయారన్నారు. తిరిగి రెండు రోజుల్లో వచ్చి నష్టపోయిన రైతులతో మాట్లాడి వారిని పరామర్శించి వారి కుటుంబాలకు తక్షణ సహాయం కింద 11 వేల రూపాయల చొప్పున, చనిపో యిన వారి కుటుంబాలకు నాలు గు లక్షలు అందించారన్నారు. నాలుగు గంటల్లో రోడ్లను మరమ్మతు చేసి రాకపోకలను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించి అధికారులను సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారన్నారు. వారు ఇచ్చిన నివేదికను కేంద్రానికి పంపించారని, రాష్ట్ర ప్రభుత్వం నుండి చేయాల్సిందంతా చేస్తున్నారని, కేంద్రం నుండి ఇప్పటివరకు ఎలాంటి సహాయం అందలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయే రోజులు వచ్చాయని, వారి హయాంలో దోపిడి తప్ప రైతులకు, ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలే దన్నారు. రుణమాఫీ చేయలేదు, రేషన్ కార్డులు ఇవ్వలేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు ఉద్యోగులకు జీతాలు సరిగ్గా ఇవ్వలేదన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు.



# అధిక వర్షాలతో ఇబ్బంది కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అధిక వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి పట్టణంలో ఆదివారం ఉదయం నుండి కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలో గతంలో ముంపునకు గురైన జి ఆర్ కాలనీలలో ఆదివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజేందర్రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ, పోలీసు సిబ్బందితో కలిసి పర్యటించి ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షం వలన జి ఆర్ కాలనీ బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న నీటి ఉద్రితిని ప్రత్యక్షంగా పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గతంలో భారీ వర్షాల వలన కలిగిన ఇబ్బందులను, నష్టాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు అప్రమత్తంగా ఉండి కాలనీవాసులను అప్రమత్తం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలను చేపట్టవలసిందిగా అధికారులను ఆదేశించినారు. జి ఆర్ కాలనీతో పాటు కామరెడ్డి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నింటిలో అధికారులు పర్యటిస్తూ అధిక వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

వేములవాడ ఖండ పథ సంచలన్ లో కరీంనగర్ మండల ఏక్ ప్రభారి విశ్రాంత ఉపాధ్యాయులు జక్కుల సత్యనారాయణ మూర్తి

ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో వేములవాడ ఖండ ఆధ్వర్యంలోపట్టణ పురవీధుల గుండా ఆర్ఎస్ఎస్ కార్యకర్తల పథసంచలన్ జరిగింది

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

అనంతరం స్థానిక పద్మశాలి సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు కరీంనగర్ మండల ఏక్ ప్రభారి జక్కుల సత్యనారాయణ మూర్తి పాల్గొని ఆయన ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు హిందుత్వం జీవన విధానం విశ్వశాంతికి ఆధారం ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు సామాజిక సమరసత కుటుంబ జీవన విలువలు స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ



చేపట్టబోతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ మరియు పరిసర గ్రామాల స్వయం సేవకులు మరియు వివిధ సంఘ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారని ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి తెలిపారు

# స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్యంగా పనిచేయాలి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- వేములవాడ రూరల్ కోనరావుపేట రుద్రంగి

మండల ముఖ్య కార్యకర్తల సమావేశం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి ఎవరు పోటీ చేసిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు జడ్పీటీసీ ఎంపీటీసీ ఆశావహులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను అవకాశం కల్పించాల్సిందిగా కోరారు ఇచ్చట వేములవాడ రూరల్ కోనరావుపేట రుద్రంగి మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పలు కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వర్గంలోని చీర్లవంచ గ్రామంలో మరణించిన "మొగులోజి అమృతవ్వ" అచ్చున్నపల్లి గ్రామంలో లో మరణించిన "మొగిలి ముత్తవ్వ" వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లెలో మరణించిన "దాసారపు లక్ష్మీ" కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి బీఅర్ఎస్ రూరల్ పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మాజీ సర్పంచ్ రంగు రాములు గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మణ్, అంజయ్య, భాస్కర్, జహంగీర్, శ్రీను, వెంకటేష్, రాజు, ముత్త మహేష్, వేణు, వెంకటసాయి గ్రామ శాఖ అధ్యక్షులు లక్కే మధు, కెంచ నిఖిల్, కట్ల అనిల్, ఏనుగుల పర్ష రాములు గాజర్ల ఎల్లయ్య, మొగిలి ప్రశాంత్, లక్కె అజయ్ లక్ష్మణ్ సాయి సతీశ్ రెడ్డి, పర్ష రాములు,నర్సయ్య గౌడ్, సాయి గౌడ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐఏఎస్ అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితుడు ఆలయ అర్చకులు స్వామివారి శేషం కప్పి లడ్డు ప్రసాద్ అని అందజేసి ఆశీర్వచనం చేశారు ఇచ్చట వేములవాడ పోలీస్ సిబ్బంది ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో 6న 8న హైకోర్ట్ లో విచారణ

వ్యతిరేక తీర్పు వస్తె వెనుకడుగు వేయక కోర్టులతో కేంద్రంతో ప్రభుత్వం పోరాడి సాధించాలి

బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా కుటుంబ కులగణన సర్వేలో బీసీ జనాభా 56.33 శాతం ఉన్నట్లు అధికారికంగా తేలిందని,బీసీలకు జనాభా దామాషా ప్రకారం స్థానిక ఎన్నికల్లో విద్య,ఉపాధి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాల్సి ఉండగా,కేవలం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి 2 బీసీ బిల్లులను గవర్నర్ ద్వార కేంద్రానికి,రాష్ట్రపతికి ఆమోధంకై పంపించడం జరిగిందని,అట్టి బిల్లులు ఆమోదం పొందకపోవడంతో,2018లో బి తీసుకువచ్చిన పంచాయతీ,మున్సిపల్ చట్టాలను సవరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ను తీసుకొచ్చి,గత అసెంబ్లీలో చట్టాలను సవరించి గవర్నర్ ఆమోదం కోసం పంపిన ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదముద్ర వేయకపోవడం బాధాకరమని నరేందర్ అన్నారు.2010లో ఐదుగురు జడ్జీలతో కూడిన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్లు మొత్తం కలిపి 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదని షరతులు విదించి తీర్పు నివ్వడంతో,రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావించి ప్రత్యేక జీవో 9 ని జారీ చేసి ఎన్నికల అక్టోబర్ 6 న సుప్రీం కోర్టులో 8న హైకోర్టులో కేసు విచారిస్తామని కోర్టులు తెలువడంతో అనుకూలంగా తీర్పు వస్తుందా వ్యతిరేకంగా తీర్పు వస్తుందా వ్యతిరేకంగా తీర్పు వస్తె 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తార,లేక ఎన్నికలు వాయిదా వేస్తార, పాత బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుతార,లేక 42 శాతం కొత్త రిజర్వేషన్లతో పార్టీ పర రిజర్వేషన్లు కల్పిస్తారన్న సందేహాలతో ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు ఆందోళన చెందుతున్నారనీ, ఎది ఏమైనప్పటికీ ముందు నుండి బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమల్లో ముందుండి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న అఖిలపక్షం కోర్టుల్లో జీవో 9 అమలుకు కోర్టులను, గవర్నర్ ను, కేంద్రాన్ని, రాష్ట్రపతిని ఒప్పించి బీసీలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు

# నిరుపమాన సేవకు గుర్తింపు

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మన్నగారి

రాజమోహన్ రెడ్డి పై ప్రజల ప్రశంసల వర్షం.

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్య క్షుడిగా. ఉమ్మన్న రాజమోహన్ గారి రాజ మోహన్ రెడ్డి నియామకం పట్ల పార్టీ క్యాడర్లో కొత్త జోష్ నెలకొన్నది. నీ బద్ధతకు క్రమ శిక్షణకు మారుపేరు ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేసిన తీరు అంచులంచెలుగా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎదిగేలా చేసింది. ఉప ఎన్నికల నేపథ్యంలో మొన్న గారి రాజమోహన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం పార్టీని తిరుగులేని శక్తిగా మాలుస్తుందని క్యాడర్లో కొత్త జోష్ వస్తుందని బిజెపి నాయకులు విశ్వసిస్తున్నారు.

